We make our life what it is by the attitude toward whatever we have our attention on. We have a choice each and every day to live in the patch of our own making or dwell in the garden of God. Master spoke once that "Most of the brothers and sisters assembled here today have, in some way or the other, a lurking desire in their minds to achieve God or the Ultimate. When one has got a mind and a strong sincere desire to reach the state of

Realization, he will surely get the means to take him to the state of Realization. The maxim goes 'Where there is a will there is a way'. Idea, when it leaves its boundary, becomes thought. When thought becomes stronger, the activity for Realization develops. One, who dives deep, gets the pearls. The burning desire for Realization brings the goal nearer. If anybody wants that he should get benefited, he should encourage himself to cultivate right faith, right cognition, and right morals.” My dear co travelers, this is the gateway to the garden of the Master. I remember once while we were discussing the system of the Master, one of the aspirants asked me about how we enter the garden of God. I promised to answer later and I hope the aspirant who may be here got the message of the Master. I beckon all of you to enter the gates of the beautiful garden of the Master and feel the abiding presence of the Master in every weed and flower of the ambrosial garden.

Pranam.

* * *

# 8. నిరంతర స్మరణము

**- పూజ్య బాబూజీ మహారాజ్**

వివిధములైన భౌతికావసరముల సమకూర్చుకొను ప్రాకులాటలో తగుల్కొనియున్న పెక్కురు కఠినమును, దుఃఖభాజనమునునగు జీవితము గడుపుచున్నారు. అట్టివారు వారి జీవిత సమస్యలతో నెంతవరకు సతమతమగుచున్నారనగా వారు నిర్లక్ష్యము చేయరాని అతిప్రధాన జీవితావసరమును గాని, ఆర్థికలాభమును గాని పోగొట్టుకొనిననే తప్ప భక్తి ప్రపత్తులకు తమ కాలము వినియోగించ లేమని నమ్ముచున్నారు. ఈ భావము వారిని ధర్మపథమునుండి దూరమొనరించును. కొన్నివేళల వారీ విషయము గమనించినట్లు కనిపింపవచ్చును. కాని, వారి మనస్సులు ప్రతిక్షణము అసంఖ్యాక ప్రాపంచిక జీవిత సమస్యలగూర్చి ఆలోచించుటయందే లగ్నమై యుండును. ప్రగాఢ సంతాపమునందో, దుఃఖమునందో మునిగి యున్నపుడుతప్ప వాటిని దైవమువైపు మరలించుట లేదు. కారణమేమన, నిరతము వారి దృష్టిలో నిలిచియుండు ప్రాపంచిక లాభమునకే వారు ప్రాథమిక ప్రాముఖ్యమిత్తు . ఇట్లు వారు మాయలో చిక్కువడి, ఎప్పుడును అందుండి బయటపడవలెనని ఆలోచింపరు. మనము మన దృష్టిని భగవంతునివైపు మరల్చి, శాశ్వత సత్‌తత్వప్రాప్తినే ప్రాథమిక జీవనలక్ష్యముగా భావింతుమేని దానినే ప్రపంచములో తక్కిన అన్నిటికంటె సర్వోత్కృష్టము గాను, సర్వప్రథమము గాను

చూడనారంభింతుము. అట్లని మనము మన ప్రాపంచిక బాధ్యతల మరచి, మనపై ఆధారపడిన వారికి దుఃఖమును, దురవస్థను కల్గించునట్లుగా మన కర్తవ్యమును నిర్లక్ష్యము చేయుమని కాదు. దైవమునెడలయెట్లో వారిపట్ల కూడా, తగని బంధనముల నేర్పరచుకొనకుండా తగిన రీతిలో మన కర్తవ్యమును ఎప్పుడునూ ఏమరకుండా నిర్వర్తించవలెను. ఇందుకు మన విరామ కాలములో (పడుకొనబోవుటకు ముందైనచో మరింత మంచిది) కొన్ని నిమిషములు వినియోగించి, ధర్మపథమున దైవ సహాయ సహకారములపేక్షించి, శ్రద్ధతోగూడిన హృదయముతో దేవుని ప్రార్థించవలెను. ఇట్లు మనము సక్రమముగా భక్తి ప్రేమలు నిండిన హృదయముతో చేసిన ప్రార్థన ఎన్నడును వమ్ముకాదు.

అట్లు కర్తవ్య పరాయణత మనలో మేల్కొలపబడి, మన హృదయములందు భగవద్భావము ప్రధానరూపము దాల్చి, మనము శాశ్వతసత్‌తత్వప్రాప్తిని జీవిత ప్రాథమిక లక్ష్యముగా తీసికొన నారంభింతుము. సహజముగా దానిగురించిన తపన మనలో దృఢతరమగుచుపోవును. అట్లు మనము ఎన్ని వ్యాపకములు, వ్యసనములున్నప్పటికిని, దైనందిన కార్యక్రమములలో కూడ భగవంతుని పలుమారు స్మరించుట జరుగును. కర్తవ్య పథమునుండి వైదొలగుట నిజమునకు కేవలము క్రమశిక్షణలేని అశిక్షిత మానసిక కార్యకలాపములవలననే కాని పరిస్థితులవలనను, బాహ్యవ్యాపకముల వలననూ కాదు. కేవలము దైవపరమైన జ్ఞానమే పెక్కు మానసిక దుర్గుణములను మాన్పి, మనదారియందలి

కష్టములను తొలగించును. మనమావిధముగా మన ప్రాపంచిక కార్యకలాపములందు దినములో చాలభాగము వరకు భగవత్పరమైన జ్ఞాపకమును కలిగియుండవలెను.

తరచు భగవంతుని స్మరించుట చాల సహాయకారి అయినప్పటికిని శాశ్వతసత్‌తత్వప్రాప్తి విషయమున అంతిమ విజయమునకు, మనకు కావలసినదంతియే కాదు. సాధారణముగా మనము యేముఖ్య కార్యమైనప్పటికిని దేవుని పేరున మొదలిడుదుము. అట్లు చేయుట అన్ని మతముల వారికిని ఆచారమే కాని దానిలో ఏ అంతరార్ధము లేదు. మనము నిజముగా భగవంతునికి అంకితము చేయుటలేదు. హృదయాంతరములో వాస్తవమునకు భగవంతుడనెడి భావమునకే కడుదూరమందున్నాము. ఈ విధంగా దేవుని స్మరించుటయన్నది నిరర్ధకము. ఈ ఆచారములోని అంతరార్ధమేమనగా మనదైహిక, మానసిక కార్యకలాపము లన్నింటిలోను భగవద్భావముతో సాన్నిహిత్యము కలిగియుండుట. ప్రతిక్షణమును ఆ పరమశక్తితో సంబంధము కలిగియున్నట్లు అనుభూతి చెందుచు అట్టి నిరంతర ఆలోచనాస్రవంతిని అన్ని పనులందును కలిగియుండవలెను. మనచేతలు కార్యములు దైవ కైంకర్యమున భాగమే యనియు, ఆ మహాప్రభుని మనకు వీలైనంత చక్కగా సేవించుటకై ఇది మనకివ్వబడిన సాధనములు అని భావించినచో దానిని తేలికగా సాధించవీలగును. ఆధ్యాత్మిక దేవాలయ నిర్మాణ కార్యమున సేవ,

త్యాగములను రెండును అతిముఖ్య సాధనోపకరణములు. ప్రేమ దానికి ప్రాథమికాధార పీఠము. నిస్వార్థ బుద్ధితో చేసిన ఏ సేవయైనను మంచిదే. సేవతో భక్తిభావము ముడిపడి యున్నది. స్వార్థచింతతో చేయకున్నచో మానవసేవ నిజముగా దైవసేవయే. మనము దైనందిన కార్యక్రమములో ఏది చేసినప్పటికిని అది మన సహచరులకు- వారు మన పిల్లలు గాని, స్నేహితులు గాని, బంధువులు గాని- సంబంధించినదే. మనము ఏ పనిచేయుచున్నను దైవసృష్టియగు ఒక ప్రాణికి సేవ చేయుచున్నాము గాని మన స్వార్థమునకు కాదని తలచినచో పైకి మనము ఎప్పటివలెనే మన పని చేయుచున్నను సేవాపథమునందే నడచుచున్న వారమగుదుము. దాదాపు మన పనులన్నియు మన పిల్లలకు, ప్రియమైన వారికి జీవనోపాధికి తగు సాధనములు కల్పించుటతోనే సంబంధము కల్గియుందుము. మనము వారిని దేవుని పిల్లలుగా పరిగణించి, వారు పోషణకై మనకొసగబడినారనియు వారికి మనము అన్నియు సమకూర్చవలసి యున్నదనియు, కర్తవ్యబద్ధులమైనట్లు వారిని చూచుకోవలెనని భావించినచో మనము దేవుని పిల్లలను సేవించినట్లు, తద్వారా దేవునినే సేవించినట్లునగును. దీనివలన మనము అనవసరపు వ్యామోహమునుండి ముక్తులగుదుము. ఈ విధముగా మన మార్గమునుండి చాల గొప్ప ప్రతిబంధకమును తొలగించుకొందుము. ఈ పద్ధతి చాల తేలికయు, సూక్ష్మమును అయినప్పటికిని అన్ని పనులలోను సర్వోత్తముని భావన గూర్చి నిరంతర ధ్యానము అలవడునట్లు చేయును. ఈ భావము హృదయమున

లోతుగా పాతుకొనిపోయినచో ప్రతి యొకచర్యయు కర్తవ్యపరముగానే తోచును. అది దైవ శాసనానుసారమై, అందులో స్వార్థచింతన, వ్యామోహములకు తావుండదు. అప్పుడు విశ్వప్రేమ ప్రధానమై వ్యామోహ భావము లేకుండ భగవత్సృష్టిలోని ప్రతిప్రాణిని ప్రేమించ ప్రారంభింతుము. అది భక్తి త్యాగములకు దారితీయును. భక్తి మన మార్గమును సుగమమొనర్చి, దైవకృపధార మన హృదయములోనికి ప్రవహించుటకు మార్గమేర్పరచును. అది మన మార్గమునుండి మాలిన్యములను తొలగించి, మన గమనమును సులభము చేయును. మాలిన్యము నిజముగా మన మానసములలో కలతలను, విచారములను ఉద్భవింపజేయు పరస్పర విరుద్ధభావముల ప్రభావము. ధ్యానము ద్వారా మనస్సులలో తాత్కాలిక స్తబ్ధత నెలకొనును. మనము దైవిక శక్తితో స్పర్శను కలిగియుండునంత కాలము ప్రశాంతత వెల్లివిరియును. అయితే, ధ్యానము ఒక నిర్ణీత సమయములోనే చేసిన చాలదు. దానివలన కొంతసేపు మాత్రమే ఆ పవిత్రభావముతో స్పర్శను కలిగియుందుము. అటుతరువాత భగవంతుని ధ్యాసేవుండదు. దినములో చాలాభాగము భక్తి, సేవలనెడి మార్గమునుండి కడుదూరమందు వుందుము. సంవత్సరముల తరబడి సాధనయొనర్చియు మనము ఆధ్యాత్మికానుభవమునందు అథమస్థితి యందే యుండుటకు కారణమిదియే. సమర్థుడగు గురువుచే సరియైన మార్గమున కొనిపోబడినచో వాస్తవమున ధ్యానము చేయునపుడు మనమనుభూతి చెందునది

కేవలము సరళతయు, ప్రశాంతతయును. కాని అభ్యాసి సాధారణముగా దీనిని అర్థము చేసుకొనలేడు, ఎందుకనగా తొలిదశలలో అది అతని ఊహకందని విషయము.  ఈ రీతిగా ఆ అనుభూతి గుర్తింపరానిదగుటచే అతడు తరచు ధ్యాన కాలమున ఏమియూ అనుభూతి చెందుటలేదని వాపోవును. దీనికి ముఖ్యకారణమేమనగా అతడు అభ్యాస సమయమున కొన్ని క్షణములు మాత్రమే దైవస్పర్శ కలిగియుండును. ఇట్లు ధ్యానము ద్వారా సంపాదించిన అనుభవము కొలదిసేపు మాత్రమే అతనియందు వుండును.  అట్లుగాక ధ్యానముద్వారా పొందిన ఆ అనుభవమును దినములో చాల భాగమువరకు నిలువరింపజేసికొనుటకు ప్రయత్నించి, తనవలన సాధ్యమైనంతవరకు అదే స్థితియందుండు వ్యక్తియూ ఉన్నాడు. ఒకవిధముగ అతడు భగవంతుని నిరంతరము స్మరించు చున్నాడు.  అతని పురోభివృద్ధి సులభము, త్వరితము అగును.

ప్రాపంచిక బంధనములు, బాధ్యతల కారణమున అసంఖ్యాకములగు కలతలు, కలవరములచేత చుట్టుముట్టబడిన మానవుడు భగవంతుని సర్వదా లేదా తరచుగా స్మరించుటకూడ సాధ్యపడదని కొందరు భావింతురు. కాని, యదార్థముగా దృష్టిని దేవునిపై నెలకొల్పినట్లయిన అది కడు తేలికైన విషయమనియు, ప్రతియొక్కరును అనుసరింప వీలగుననియు సాధన, స్వానుభవములు వారికి నిరూపించి చూపును.

ఆధ్యాత్మికాన్వేషణమున గురువును సర్వోత్కృష్ట దైవశక్తిగా భావించుట కడు సహాయకారి. అతనినొక మానవాతీత వ్యక్తిగా భావించి, అతని సహాయమునకై వేచియుండవలెను. సర్వమునూ గురువునకంకితమొనర్చి, ఎడతెరపిలేని నీ జీవన వ్యవహారక్రమములో సాగిపోవుచున్నచో తుదకు నీకది ఎట్టిమేలు చేకూర్చిపెట్టునో ఊహించుము. ఒకపని చేయునపుడు నీవు నీకొరకాపని చేయుచున్నట్లనుకొనకుము. నీ గురువునకై చేయుచున్నట్లు భావించుము; లేక నీ గురువే తనకొరకు చేయుచున్నాడని తలంపుము. భోజనసమయమున నీ గురువు భోజనము చేయుచున్నాడని అనుకొన వలెను. నీవు కార్యాలయమునకు పోతివేని నీ గురువే యిదియంతయు చేయుచున్నాడని భావింపుము. నీవు కార్యాలయమునుండి తిరిగి వచ్చునపుడు దారిలో ఒక ఆకర్షణీయమైన నాట్యప్రదర్శన చూచితివనుకొనుము. నీ కనులా నర్తకి ముగ్ధమోహన రూపముచే ఆకర్షితములగును. నీ ఆలోచనలు కొంతసేపు తప్పుదారి పట్టినట్లు ఉండును. అప్పుడు కూడ నీ గురువేగాని, నీవు నాట్యప్రదర్శన చూచుటలేదని తలంపుము. తక్షణమే నీకు దానిపైగల ఆసక్తి తొలగిపోవును. ఏలయన, నీ గురువు శక్తి ప్రవహించమొదలిడి, నిన్ను ఆ ఆకర్షణనుండి తొలగించును. నీవు కార్యాలయమునుండి తిరిగి వచ్చినపుడు చాల గంటల తరువాత నీ పిల్లలు నిన్ను చూచి ఆనందముతో త్రుళ్లింతలాడుదురు. నీవు కూడ వారి వినోదములకు సంతోషింతువు. అది

సహజమే. తృటికాలము నీ ధ్యాస వారివైపు మొగ్గుటతో నీవు పవిత్రచింతకు కాస్తంత దూరమైనట్లు అనుభూతి చెందుదువు. నీవప్పుడు చేయవలసినదేమనగా నీలోని నీ గురువే వారితో ఆనందించుచున్నాడని భావించుట. అట్లయిన, నీవు మరల అదే పవిత్ర చింతతో స్పర్శ కలిగియుందువు. నీవు నీ మిత్రునితో మాట్లాడుచుండినచో నీ గురువేగాని, నీవు కాదు వానితో మాట్లాడుచున్నదని తలపోయుము. నడచునపుడు నీ గురువే నడచు చున్నాడని భావించుము, ధ్యానకాలమున, నీవు కాదు, నీ గురువే తన రూపముపై ధ్యానించుచున్నాడని భావించినట్లయిన దానివలన అద్భుత ఫలితములుండును. ఇదేవిధముగా అన్ని పనులందును నిన్ను నీవు సరిచేసుకొనవచ్చును. ఈ భావమును పెంపొందించుకొని, నీ స్థానములో నీ గురువే సమస్తము చేయుచున్నాడను దృష్టి నెలకొల్పుకొన్నచో నీవు సదా ఎడతెగని భగవత్స్మరణ కలిగి యుండుటేగాక నీ కర్మలవలన ఎట్టి సంస్కారములును పుట్టవు. ఇక సంస్కారముల పెంపొందించుకొనుట అన్నది త్వరలో నశించును.

హృదయపూర్వకముగా ఈ పద్ధతిని అనుసరించినచో గురువు స్వరూపము సదా నీ దృష్టియందుండును. నీవు అతని ఉనికిని నీలోను, బయటనంతటను అనుభూతిచెందెదవు. నిజమైన గురువు కేవలము అతని భౌతికరూపముగాక అతని అంతస్వరూపమే అయినప్పటికినీ ఆ రూపమును బొత్తిగా నిరాదరించుట చాలవరకు దుస్సాధ్యము. కాని కేవలము భౌతికరూపమే గురువనెడు భావమును

కలిగియుండు వారు మాత్రము అత్యంత స్థూలములైన బంధనము లందును, సంకటములందును తమ్ముతాము యిరికించుకొను చున్నారు. అట్టివారికి "గురుపశువు' అని కబీరుదాసు చక్కని పేరిడిరి. కాని, గురువు పరమసత్తతో ఐక్యముసాధించిన గొప్ప దివ్య పురుషుడైనచో అతని రూపమును ధ్యానించుట శిష్యులకు అత్యంత ఉపయోగకారి. పైకి చూచుటకు అతని శరీరము స్థూలాకారము ఐనప్పటికిని గుణవిశేషమున అతని అంతరాత్మవలె నిజముగా సూక్ష్మమును, శుద్ధమునునైనది. అట్టి గురువు రూపమును ధ్యానించినచో నీవు నీ స్థాల్యమును పోగొట్టుకొనుట ప్రారంభించుటేకాక నీలో అతని అంతరాత్మయొక్క అత్యంత సూక్ష్మస్థితిని సాధించ మొదలిడుదువు. దృష్టియందుంచుకొన్న రూపము, కొలదికాలము పిమ్మట మాయమై పోవును. క్రమేపి, నీవు పరిశుద్ధ సత్యరంగమున కాలిడుదువు. ""శ్రీ రామచంద్ర దశాదేశములు'' అను నా పుస్తకమునందు, ఒక వస్తువును కొంతకాలముపాటు ఎడతెగక చూచినచో దృష్టినుండి ఆకారమెట్లు మాయమగునో చర్చించి యున్నాను. ఈ రీతిగా సహజముగానే బాహ్యరూపమునుండి అంతరముగా పయనింతుము. అటుపై సర్వమును అదృశ్యమై సత్యాంశమును చేరుకొందుము.

* * *

# 9. సతతస్మరణ

**- పూజ్య బాబూజి మహరాజ్**

**కేవలం భగవంతుని చైతన్యమే మానసిక దుర్గుణములను మాన్పి, సత్‌తత్వప్రాప్తికి మన మార్గములోని కష్టములను తొలగించును.**

62. సతతస్మరణ సహజముగా వృద్ధిచెందునా లేక మనము దాని కొరకు ప్రయత్నము చేయవలెనా?

జ. ప్రేమ అధికముగా వున్నచో అది సహజముగా వృద్ధి చెందగలదు.

63. సతతస్మరణ పెంచుకొనుట ఎటుల? దానికి ఏమైన మార్గము కలదా?

జ. మనము ఒక ఆలోచన గురించే ఆలోచించవలెను. ఆ ఒక ఆలోచనే మరల చేయవలెను. భావము మాత్రమే హృదయమందు వుండవలెను. అది ఒక మంత్రమువలె మాటిమాటికి చేయరాదు.

64. సతతస్మరణ మనము యెందులకు అచరించవలెను?

జ. మనలో జ్ఞాపకము ఉన్నపుడు జ్ఞాపకము చేసుకోబడ్డవాడు కూడ దగ్గరగా అక్కడే వుండును. మన ఆలోచనలను వక్రమార్గమున పోకుండ అరికట్టుటకు గురువుగారి స్మరణ చాలా ముఖ్యమైనది. అది సులభముగా విజయము సాధించుటలో చాలా ఆవసరమైనది.

65. సతతస్మరణ ఎటుల మొదలు పెట్టవలెను?

జ. మనము దైవగుణమును తీసుకొని మన ఆలోచన దాని మీదనే వుంచెదము. గుణమునుండి సారాంశమునకు ఆ తరువాత పరతత్వమునకు చేరెదము.

1. సతతస్మరణకు మనము దైవగుణమును తీసుకొని మన ఆలోచనను దాని మీదకే వుంచెదము. గుణమునుండి సారాంశమునకు ఆ తరువాత పరతత్వమునకు చేరెదము.

2. మనము మన గురువర్యులను ఆయన బిడ్డలను, ఆయననుండి వచ్చారని భావించి సేవించినచో మనకు ఒక విధముగా ఆ బిడ్డల యందు బంధము లేనటులే. ఎందువలననగా మనకున్న బంధము మన గురువును, ఆయన బిడ్డలతో కలుపును. ఇది మనలో లోతుగా నాటుకున్నపుడు మనము వారి సేవ ఒక విధిగా భావించి చేసెదము. ఈ విధముగా ప్రతి దశలోను మనము ఉన్నతులైన గురుదేవులను స్మరింతుము. ఈ విధముగా సతతస్మరణ అలవడును.

3. విగ్రహారాధనలో ఒక గొప్ప ఆటంకమున్నది. అది వారి జీవితకాలము ముచ్చటయై, దానినుండి బయటపడుటకు యిష్టపడక పోవుటవలన, వారి హృదయములలో స్థూలత్వము ఏర్పరుచు కొనెదరు. అది గురువు గారి సంకల్పశక్తి వలన కూడా సులభముగా పగులగొట్టబడలేదు. మనము

స్థూలమునుండి సూక్ష్మమైన స్థితులకు రావలెను. దానికి తగిన విధముగా పద్ధతులు మార్చవలెను. విగ్రహారాధకులు ఆ విగ్రహమునకే పరిమితమగుదురు.

4. సాధకుం ంతేలికతనమును తన అనుభవమునకు, వచ్చుట మొదలిడినచో, అతను పురోగమిస్తున్నట్లు అర్థము. ఎందువలనన ఆ పరిస్థితులలో అతను భగవంతుడు వున్న స్థితికి వెడుతున్నట్లే. తేలికతనము అనగా మన ఆలోచనల సాంద్రత తగ్గినటులే. వాటిని తొలగించుటకు, మనము సాధారణముగా అవి కష్టములు లేదా అందోళనలు లేదా ఏ విధమైన యితర రూపములలోనైనా ఆవి భగవంతుని చెంతనుండి పోవుచున్నట్లు భావిస్తాము. అవి అన్నియు భగవంతునినుండి వచ్చుచున్నట్లుగా భావించుట చాల మంచి పద్ధతి. ఇది కూడా ఒక విధమైన సతతస్మరణము. ఇది ఒక్కటి మాత్రమే ఆధ్యాత్మక రంగంలో పురోగతిని కలుగజేయును.

5. నీ విరామ సమయములలో నీ ఆలోచనలు భగవంతుడు సర్వాంతర్యామి అనే భావముపై నుంచి అదే స్థితిలో నీకు సమయమున్నంత వరకు వుండుము. ఇది కాలమును ఆనందముగా గడుపుటయే గాక స్మరణ కొనసాగును.

# దివ్యజ్యోతి

**- పూజ్య శ్రీ రామచంద్రజీ మహారాజ్**

దైవము ఆవిధముగా నిర్ణయించినపుడు, చాలా అరుదైన సమయములలో, ప్రపంచమంతటిని ఒక్కసారి ప్రకాశవంతము చేయుటకు దివ్యజ్యోతి వెలిగించబడును. అది అప్పుడే వచ్చి అంతట దివ్యకాంతులీయుచున్నది. దాని వలన లబ్ధి పొందుటకు భక్తిపరమైన హృదయములు మాత్రమే కావలెను. ప్రకృతి తన చేతులను చాచి నిన్ను తనలోనికి తీసుకొనుటకు ప్రస్తుతము ఆతురతతోనున్నది. దైవకృప పూర్తి శక్తితో ప్రవహించుచున్నది. ఇటువంటి సమయము వేయి సంవత్సరములైనను మరల తిరిగి రాకపోవచ్చును. ఈ సమయములో కొద్దిపాటి పరిత్యాగమైనను అమోఘమైన ఫ?లితములను యిచ్చును. అందరూ మేలుకొని కనీసము వారు చేయగలిగినంత పరిత్యాగము చేసిన, వారు అనంతసాగర తీరములకు చేరి పరిశుద్ధమైన దివ్యత్వపు చల్లగాలులను ఆస్వాదించెదరు గాక.

ప్రస్తుతము తన ముఖ్యమైన కార్యముతో పాటుగా అసంతృప్తిలో నున్న ఈ ప్రపంచములో మార్పు కలుగజేయుటకు; మీ ఆధ్యాత్మిక శిక్షణకై తమ సమయమును వెచ్చించుటకు దివ్యమూర్తిత్వము 1944వ సంవత్సరాంతము నుండి ఉనికిలో నుండుట మీ అదృష్టము. ఇటువంటి అనుకూలమైన పరిస్థితులను పరిగణించనివారు ఆ దివ్యమూర్తిత్వము భౌతిక ప్రపంచమును వీడిన పిమ్మట, వారికి కలుగు నష్టమునకు చింతించవలసియుండును.

# 11. మన ధర్మము – జన్మసార్ధకము

**- శ్రీ కే.సి.నారాయణ**

మళ్ళీ పార్థివ నామ సంవత్సరము వచ్చింది. 60 ఏళ్ళు గడచిందంటే మానవులం మనము ఆత్మావలోకనం చేసుకొంటాము. మనం సాధించిన విజయాలను నెమరువేసు కొంటాము. తరువాతి తరానికి కావలసిన సూచనలు, సలహాలు అవసరమయినపుడు అందచేస్తుంటాము. కాని యిది విశిష్ఠమూర్తి మత్వమునకు కూడా వర్తిస్తుందాయని ప్రశ్నించుకొన్న ప్పుడు యిదమిత్థంగా ఏమిచెప్పలేని అజ్ఞానం ఆవరిస్తుంది. కాని మన పూజ్య గురుదేవులు శ్రీ రామచంద్రజీ గారు, తన ఆత్మకధలో తన గొప్పతనము, మహాత్మ్యము తను భౌతికకాయము వీడిన తరువాతగాని ప్రపంచమునకు గ్రాహ్యము కాదని పలుమార్లు నుడివియున్నారు. విశిష్ఠ మూర్తిమత్వము ఆవిర్భవించాక 40 సంవత్సరములకు ఆయన తన భౌతికకాయన్ని వీడారు. ఇప్పుడు మనము అనునిత్యము అనుభవించే ప్రాణాహుతిద్వారా మనమాయనకు ఎంత చేరువో తెలుసుకోగలుగుతున్నాము. నిజజీవితంలో, అంటే మన భౌతిక కాయము ద్వారా, అ మహా మనీషిని ఎరుగక పోయినా మన ఆధ్యాత్మిక అనుభవము ద్వారా ఆ విశిష్ట మూర్తిమత్వపు గాఢ పరిష్వంగము అనునిత్యము కలిగే తనివితీరని అనుభవమని సాధకులు ఎరుగుదురు.

ధర్మగ్లాని కలిగినపుడల్లా భగవంతుడవతరించి ధర్మసంస్థాపన గావించుతాడని భగవంతుడే స్వయంగా పలికినాడని ఆర్ష నమ్మకము. శ్రీ రాముడవతరించి, దుష్ట శిక్షణ గావించారు. శ్రీ కృష్ణుడవతరించి అదే కార్యము మళ్ళీ చేసాడు. అంతటితోయాగక సర్వకాలమునకూ వర్తించే గీతనుపదేశించి కర్తవ్య పాలనెట్లుండవలెనో బోధించాడు. సర్వులకు సమ్మతమయిన సంయమన మార్గము పాటించుటెట్లో విశదముగ తెలియపరచాడు. నిష్కామకర్మ సిద్ధాంతము నావిష్కరించాడు. కాయిక, మానసిక, ఆధ్యాత్మిక రంగములలో సమతుల్యత రాజయోగముద్వారా ఎట్లు సాధించవచ్చో బోధపరచాడు. యోగమార్గంలో భక్తిని ప్రవేశపెట్టి ధర్మమంటే ఏమిటో విశదీకరించాడు.

అటువంటప్పుడు ఆ యుగపురుషుని కాలము ముగియకముందే మన గురుదేవులు 60 సంవత్సరములకు ముందవతరించి మనందరికి స్వయంగా తానే ఎరుక పరచుకొన్నాడు. ఇప్పుడు కలిగిన ధర్మగ్లాని ఏమిటి యని ప్రశ్నించుకొంటే ధర్మమంటే ఏమిటనే ప్రశ్న ఉదయిస్తుంది. ప్రతి తరమూ తామేదో ప్రబుద్ధులయినట్లూ, తరువాతి తరం వారిదంతా తప్పయినట్లు మాట్లాడడము తరతరాలుగా వస్తున్న ఆనవాయితి. అది అట్లుంచి ధర్మమంటే ఏమిటని తరచి చూస్తే పరోపకారము, పరహితము, స్వార్ధరాహిత్యము, శాంతికామకత వంటి సద్గుణములు దృష్టికి వస్తాయి.

ముందెన్నడో జ్ఞానమంతా తనదేనని వేదాలను బ్రహ్మనుంచి కాజేసి సముద్రపు లోతులో కెళ్లితే, జ్ఞానమొకరిసొత్తుకాదని తెలియపరచి వినని మూర్ఖున్ని నిర్జించి ధర్మమును రక్షించాడు. ఇంకో ప్రబుద్ధుడు ఈ విశాల ప్రపంచమంతా నాదేనని దాన్ని చంకనెట్టుకొంటే అది భగవంతునిది అందుమూలంగా యందరిదీ యని స్వార్థానికి మరోమారు పాఠం చెప్పడం జరిగింది. మమకారంతో సోదరప్రేమయని తలంచి విశ్వమంతా తన చెప్పుచేతలలో యుండాలనహంకరించిన అసురాధమున్ని ""తాడిని తన్నేవాడుంటే దాని తలతన్నేవాడుంటాడని'' అతితెలివిని అతి తెలివిగా జయించి ప్రజ్ఞాపాటవాన్ని ప్రదర్శించి మరోమారు స్వార్థపరమయిన కుబుద్ధికి, ఈశ్వరతత్వము పాఠముచెప్పింది. కుబ్జరూపమును ధరించుటకు వెనుకంజక దురహంకార కుటిలాత్ముని మదమణగద్రొక్కినా తగుమాత్రపు గౌరవమూ ప్రసాదించి ధర్మమంటే అణగ ద్రొక్కడము మాత్రమేకాదు ఆదరించి అనుగ్రహించడము కూడాయని తెలిపాడు. క్షత్రియవీర్యం వెర్రితలలు వేస్తే తలలు తీయడానికి వెనుకంజవేయలేదు. ధర్మ సూక్ష్మ మటువంటిది. ఈశ్వర తత్వానికి దయాగుణమాపాదించింది మనమే. అది ఎల్లప్పుడూ నిష్పక్షపాతమే. స్వార్థము, అహంకారమూ హద్దులుమీరి ప్రవర్తించే సరళికి సౌమ్యంగా ఒక సారి పాఠముచెపితే, మరోమారు ఒళ్లు జాగ్రత్తయని శ్రీ చక్రాన్ని ప్రయోగించడాన్ని మనం తెలుసుకొన్నాము. ఇంత జరిగాక కూడా, కొందరు విశ్వమంతా తమదేయనే సామ్రాజ్యవాదాన్ని తెలివితో, శక్తితో, అణుశక్తితో ఇతరులపై రుద్ది, వారి కష్టములనెన్నక, వారి దరిద్రాన్నే తమ

సంపదగా భావించే అసుర పోకడ గత 4 శతాబ్దములుగా వికటాట్టహాసమే ఇప్పటి విశిష్ఠమూర్తిమత్వ మావిర్భవించడానికి ముఖ్యకారణంగా విజ్ఞులెరుగుదురు.

తనదైన శైలిలో పని ప్రారంభించి బృహత్ క్షాళణా కార్యక్రమమును కొనసాగిస్తున్న ఆ యుగపురుషునకు మనవంతు శ్రమనందించి మన జన్మలను సార్థకము చేసుకొంటున్నవారందరికీ వారి జన్మదిన సందర్భాన సత్యపథపు శుభాకాంక్షలు.

**(బాబూజీ జన్మదిన సంచికః 2005 : 12-2)**

**పెక్కేండ్ల కఠిన పరిశ్రమానంతరము పొందదగు ఉన్నతాధ్యాత్మిక సాధనగా భావించు అజపస్థితి ప్రాణాహుతి విధానమునందు సక్రమశిక్షణ ద్వారా కేవలము కొన్ని వారములలో లేదా కొన్ని దినములలోనే గడింపవీలగు స్థితియే. ఈ విధముగా కలిగిన స్పందనములు హృదయమునందు కొంతకాలము నెలకొని, క్రమక్రమముగా వృద్ధిచెంది యితర చక్రములను ఆక్రమించి చివరకు శరీరమున అణువణువునకు వ్యాపించును. అప్పుడిది "అనాహత ' మనబడును.**

**- పూజ్య బాబూజీ మహారాజ్**

# Deenan Dukh Haran Song
# దీనన దు:ఖ హరన పాట

**Pujya Babuji Maharaj**

The song is taken from Soor-Sagar written by Saint SoorDas ji around 15th century. It is written in Brij Bhasha which is more prevalent in Mathura, Gokul, Vrindavan and certain other parts of eastern UP areas.

ఈ పాట 15వ శతాబ్దంలో కృష్ణ భక్తుడు సూర్‌దాస్ జీ (మహా కవి) రాసిన సూర-సాగర్ నుండి స్వీకరించబడినది. ఇది మధుర, గోకుల్, బృందావనం మరియు తూర్పు ఉత్తర ప్రదేశ్ కొన్ని ప్రాంతాలలో వాడుకగా ఉండే బ్రిజ్ భాషలో రచింపబడినది.

दीनन दु:ख हरन नाथ, संतन हितकारी

*(प्रभु दीन–दु:खियों का दर्द हरने वाले हैं और संतो का हित करने वाले हैं ।)*

Lord removes afflictions of dismals (poor, suffering beings) and is a benefactor (well-wisher) of saints.

భగవంతుడు దుర్భరుల (పేద, దుఃఖ జనుల) బాధలను తొలగిస్తాడు మరియు సాధువుల శ్రేయోభిలాషి.

**अजामील गीध ब्याध, इनमे कहो कौन साध**

*(अजामील, गीध {जटायू}, ब्याध {शिकारी जिसने कृष्ण को मारा था}, इनमे कहो कौन साधु था)*

Ajamila (story attached), Geedh (Jatayu), Byadh (Jara, the hunter, who killed Lord Krishna), who was the saint (what saintliness they had) amongst them?

అజామిళ (కథ జతచేయబడింది), గీధ్ (జటాయువు), బ్యాధ్ జర, (శ్రీకృష్ణుడిని చంపిన వేటగాడు), వారిలో ఎవరు సాధువు? (వారిలో ఎలాంటి సాధుత్వం ఉంది?).

**पक्षी हू पद पढ़ात, गणिका सी तारी**

*(इस पक्षी {जटायू} ने कौन से पद्य/गद्य {वेंदो का ज्ञान} पढ़े थे, और गणिका { वेश्या जो अपने तोते को भगवान का नाम सिखाती थी } जैसी भी तर गईं)*

What Vedas did this Bird (Jatayu) study and even a woman like Ganika (Teaching a parrot to speak the Lord’s Name, Ganika, the prostitute, was liberated) swam across Bhava-Sagar.

Note: Meditating on Him in remembrance and uttering His name, specially in the last moments of their lives, all aforesaid mentioned individuals were liberated by Lord.

ఈ పక్షి (జటాయువు) ఏ వేదాలను అధ్యయనం చేసింది, గణిక లాంటి ఒక స్త్రీ కూడా (చిలుకకు భగవంతుని నామం పలకడం నేర్పించి, గణిక లాంటి ఒక వేశ్య కూడా విముక్తి పొందింది) భవసాగరం ఈదింది.

గమనిక: ఆయనను స్మరిస్తూ, ఆయన నామమును ఉచ్చరిస్తూ, ముఖ్యంగా జీవితం యొక్క చివరి క్షణాలలో, పైన పేర్కొన్న వారందరికీ భగవంతుడు విముక్తిని యిచ్చాడు.

**दीनन दुःख हरन ...**

**तंदुल देत रीझ जात, साग–पात सो अधात**

*(प्रभु इतने सरल हैं कि वे {सुदामा के} चावलो से प्रसन्न हो जाते हैं और {निर्धन के} साग–पात से भी तृप्त हो जाते हैं।)*

He (Lord) becomes very happy even to receive simple rice (from Sudama) and gets contended with an offering of mere potherbs (green vegetables) or some edible leaves (from a poor devotee).

ప్రభువు సుదాముడి నుండి సాధారణ బియ్యం (అటుకులు) స్వీకరించడానికి కూడా ఆయన చాలా సంతోషిస్తాడు మరియు పేద భక్తుడు సమర్పించే కూరగాయలు లేదా కొన్ని తినదగిన ఆకులను కూడా స్వీకరించి తృప్తి పొందుతాడు.

**गिनत नाहिं जूठे फल, खट्टे-मीठे खारी**

*(प्रभु ना तो {शबरी के} जूठे फलो का हिसाब रखते हैं और ना कौन से खट्टे-मीठे और बेस्वाद {खारी} हैं)*

He (Lord) neither counts (take a note of) the already tasted (and then offered to Him) fruits (of Shabri) nor which ones are sweet or sour or tasteless.

ఆయన (ప్రభువు) ఇప్పటికే రుచి చూసిన (శబరి సమర్పించిన ఎంగిలి పండ్లను) పండ్లు, అవి తియ్యటివియైన, పుల్లటివియైన, రుచిలేనివియైన గమనించడు (లెక్కించడు).

**दीनन दुःख हरन ...**

**ध्रुव के सिर क्षत्र देत, प्रह्लाद को उभार लेत**

*(प्रभु ने ध्रुव के शीश पर क्षत्र विराजा {और उन्हें राजा बना दिया} और प्रह्लाद को {हिर्णयाकश्यप के अत्याचारो से} मुक्त किया।)*

Lord crowned Druva a king and lifted Prahlad out (of the atrocities of Hiranyakashipu).

భగవంతుడు ధ్రువుడికి రాజ్య పట్టాభిషేకం చేశాడు. ప్రహ్లాదుడిని (హిరణ్యకశిపుడి దురాగతాల నుండి) బయటకు తీశాడు.

सब भजै राम राम, हम भजै सैंयां सैंयां

*(सभी जन प्रभु को राम राम भज कर याद करते हैं और मैं उन्हें सैंयां सैंयां {प्रितम} कह कर याद करता हूँ।)*

Every one remembers Him (Lord) chanting Ram Ram whereas I remember Him as my true Be-Loved.

Note: Rev. Master Sri Ramchandra Maharaj of Shajahanpur points out a Lover and Be-loved relationship to be more closer to Lord than a devotee and Lord relationship.

ప్రతి ఒక్కరూ ప్రభువును 'రామ', 'రామ' అని జపిస్తూ గుర్తుంచుకుంటారు, కాని నేను మాత్రం నా నిజమైన 'ప్రియతమా', 'ప్రియతమా' అని భజిస్తూ గుర్తుంచుకుంటాను (స్మరణలో వుంటాను).

గమనిక: షాజహాన్‌పూర్‌కు చెందిన పూజ్య శ్రీ రామచంద్ర మహారాజ్ (ప్రియుడు) ప్రేమికుడు మరియు ప్రేమించబడు సంబంధము ప్రభువుకు, భక్తుడి సంబంధం కంటే మరింత సన్నిహితంగా ఉంటుందని ఎత్తి చూపారు.

दीनन दुःख हरन ...

## The Story of Ajamila

**(Taken from *Srimad-Bhagavatam* Canto 6)**

Ajamila was raised according to the Vedic regulations. He was a perfectly trained *brahmana* and had a chaste and beautiful wife.

But one day, while he was out in the fields collecting flowers for worshipping the Lord, he happened to see a drunken *sudra* and a prostitute engaged in sexual embrace. Ajamila became bewildered and attracted; his mind becoming more and more attached to the prostitute. In *Bhagavad-gita* it says that if one contemplates sense objects, he becomes attached to them. Although Ajamila was a strict *Brahmana* he became helplessly entangled by seeing a man and woman engaged in sexual

activity. Consequently he took this prostitute into his home as a maidservant. Inevitably, he became so entangled that he abandoned his family, wife and children and went off with the prostitute. Due to his illicit connection with the prostitute, he lost all his good qualities. He became a thief, a liar, a drunkard, even a murderer. He completely forgot about his original training as a brahmana, and his whole life was ruined.

Engaging in sinful activities, Ajamila fell down from his position, and he begot many children through the womb of the prostitute. Even towards the end of his life, around the age of eighty, he was still begetting children. It is explained that while he was dying, which is a very fearful time, he began to call out his pet child, whose name was Narayana. At that time, Yamadutas, the messengers of death, were coming. They were tying up the subtle body of Ajamila and preparing to take him to be punished by Yamaraja, the lord of death. At the same time, because he happened to be speaking the holy name of the Lord Narayana, the beautiful Visnudutas, the messengers of Vishnu, also arrived there. They checked the activities of the Yamadutas, refusing to allow them to take Ajamila for punishment.

The Yamadutas were bewildered. “Why are those effulgent and beautiful personalities checking our action? It’s our duty to take sinful men to Yamaraja for punishment; then they are awarded another material body for the next life so that they can the result of their sinful activity.” There was a discussion between the Yamadutas and the Visnudutas. The conclusion was that although Ajamila was sinful through out his life and gave up his religious life, his wife and children and begot children through a prostitute, he nevertheless was purified from all the sins because at the last moment he chanted the holy name of Vishnu, Narayana.

Although Ajamila had committed so many sinful deeds, because he chanted the name of Narayana, he was relieved of all sinful activities.

# అజామిళుని కథ

## (శ్రీమద్-భాగవతం స్కంధం 6 నుండి తీసుకోబడింది)

అజామిళుడు వేద నియమాల ప్రకారం పెరిగాడు. అతను పరిపూర్ణ శిక్షణ పొందిన బ్రాహ్మణుడు మరియు అతనికి పవిత్రమైన మరియు అందమైన భార్య ఉంది.

కానీ ఒకరోజు, అతను భగవంతుడిని పూజించడానికి పువ్వులు సేకరించడానికి పొలాల్లో ఉన్నప్పుడు, అతను ఒక తాగుబోతు శూద్రుడిని మరియు ఒక వేశ్యను లైంగిక ఆలింగనంలో నిమగ్నం కావడం చూశాడు. అజామిళుడు మొదట కలవరపడినా, తరువాత ఆకర్షితుడయ్యాడు; అతని మనస్సుకు వేశ్య పట్ల మరింతగా అనుబంధం కలిగింది. ఎవరైనా ఇంద్రియ విషయాలను ఆలోచిస్తే, అతను వాటిపై అనుబంధం కలిగి ఉంటాడని భగవద్గీతలో చెప్పబడింది. అజామిళుడు కఠినమైన బ్రాహ్మణుడు అయినప్పటికీ, లైంగిక కార్యకలాపాలలో నిమగ్నమైన పురుషుడు మరియు స్త్రీని చూసి, అతను నిస్సహాయంగా చిక్కుకున్నాడు. తత్ఫలితంగా అతను ఈ వేశ్యను తన ఇంట్లోకి పనిమనిషిగా తీసుకున్నాడు. అనివార్యంగా, అతను ఎంత చిక్కుకుపోయాడంటే అతను తన కుటుంబాన్ని, భార్యను, పిల్లలను విడిచిపెట్టి వేశ్యతో వెళ్లిపోయాడు. వేశ్యతో అక్రమ సంబంధం కారణంగా, అతను తన మంచి లక్షణాలన్నింటినీ కోల్పోయాడు. అతను దొంగ, అబద్ధాలకోరు,

తాగుబోతు, హంతకుడు కూడా అయ్యాడు. అతను బ్రాహ్మణుడిగా తన అసలు శిక్షణను పూర్తిగా మరచిపోయాడు మరియు అతని మొత్తం జీవితం నాశనం అయింది.

పాపపు పనులలో మునిగి, అజామిళుడు తన స్థానం నుండి పడిపోయాడు మరియు అతను వేశ్య గర్భం ద్వారా చాలా మంది పిల్లలను కన్నాడు. అతని జీవిత చరమాంకంలో, దాదాపు ఎనభై సంవత్సరాల వయస్సులో, అతను ఇంకా పిల్లలను కంటున్నాడు. అతను చనిపోతుండగా, అది చాలా భయంకరమైన సమయం, అతను తన ముద్దుల బిడ్డను నారాయణ అని పిలవడం ప్రారంభించాడని వివరించబడింది. ఆ సమయంలో, మృత్యు దూతలు అయిన యమదూతలు వస్తున్నారు. వారు అజామిళుని సూక్ష్మ శరీరాన్ని కట్టివేసి, మృత్యువు ప్రభువు అయిన యమరాజు చేత శిక్షించబడటానికి అతన్ని తీసుకెళ్లడానికి సిద్ధమవుతున్నారు. అదే సమయంలో, అతను నారాయణుని పవిత్ర నామాన్ని ఉచ్చరిస్తున్నందున, విష్ణు సందేశాని తీసుకొని వచ్చే అందమైన విష్ణుదూతలు కూడా అక్కడికి వచ్చారు. వారు యమదూతల కార్యకలాపాలను అడ్డుకున్నారు, వారిని శిక్ష కోసం అజామిళుడిని తీసుకెళ్లడానికి అనుమతించలేదు. యమదూతలు ఆశ్చర్యపోయారు. “ఆ తేజోవంతమైన మరియు అందమైన వ్యక్తిత్వాలు మన చర్యలను ఎందుకు అడ్డుకుంటున్నాయి? పాపులైన పురుషులను శిక్ష కోసం యమరాజు వద్దకు తీసుకెళ్లడం మన విధి; తరువాత వారికి తదుపరి జన్మలో మరొక భౌతిక శరీరం

ఇవ్వబడుతుంది, తద్వారా వారు తమ పాప కార్యాల ఫలితాన్ని పొందవచ్చు." యమదూతలు మరియు విష్ణుదూతల మధ్య చర్చ జరిగింది. ముగింపు ఏమిటంటే, అజామిళుడు జీవితాంతం పాపిగానే ఉండి, వేదాచారమైన జీవితని వదిలేసి తన భార్యను, పిల్లలను విడిచిపెట్టి, వేశ్య ద్వారా పిల్లలను కన్నప్పటికీ, చివరి క్షణంలో అతను విష్ణువు యొక్క పవిత్ర నామాన్ని జపించడం వలన అతను అన్ని పాపాల నుండి శుద్ధి పొందాడు.

అజామిళుడు చాలా పాపపు పనులు చేసినప్పటికీ, అతను నారాయణ నామాన్ని జపించడం వల్ల, అతను అన్ని పాపపు పనుల నుండి విముక్తి పొందాడు.

*We thank Shri Mishra for making this document available to us for printing.*
*ఈ పత్రాన్ని ముద్రణ చేయడానికి అందుబాటులో ఉంచినందుకు శ్రీ మిశ్రాకు ధన్యవాదాలు.*

# कृपा भंडार

(Compiled in 2005)

- **श्रीमती सीतालक्ष्मी**

आप लालाजी के सपनों का साकार हो |
उनके प्रेम का आकार हो |
मेरे दिल के मालिक हो |
सबके मन का शांति प्रदाता हो |

धरती पे उतरे बनके चिराग |
उजाला सबका दिल ने आप |
आपकी रोशनी पाकर भागे
मन के अज्ञान का अंधकार |

भगवान के लिए जलते दिल की
शीतलता की पवन है आप |
प्यासे दिल के मुसाफिरों की
अमृत का भंडार हो आप |

प्रेम का फल, भक्ति का फूल
उगाया आप ने हमारे दिल में
ये सब आपको अर्पित करके
पाते है हम आप के चरण |
मेरा दिल है एक बगीचा
उसके आप एक है मालिक |

प्राणाहुति की धाराओं से आपने
दिया हमें एक नया जीवन |

सब आपको देख न पाते |
हम पाते हमारे दिल में |
राह दिखाने वाले मार्गदर्शक को
अर्पित कर दूं जीवन मेरा |

You are the realization of Lalaji's dreams.
You are the embodiment of His love.
You are the owner of my heart.
You are the provider of peace to everyone's mind.
You descended on earth as a lamp.
You illuminated everyone's heart.
The darkness of ignorance in the mind ran away after getting your light.
You are the wind of coolness of the heart craving for God.
You are the storehouse of nectar for the travelers with thirsty hearts.
You have grown the fruit of love, the flower of devotion in our hearts
By offering all this to you
we attain your feet.
My heart is a garden
and you are its only owner.
With the streams of Pranahuti
You gave us a new life.
Not everyone could see you.
We would find you in our hearts.
I offer my life to the guide who shows me the path.

# INSTITUTE OF SRI RAMCHANDRA CONSCIOUSNESS
# HYDERABAD, TELENGANA

## TRAINING PROGRAMME

Institute of Sri Ramchandra Consciousness, Hyderabad is conducting free Training Programme for those who are interested in Pranahuti Aided Meditation for consecutive two days on Second Saturday and Second Sunday of every month. The training programme will be conducted at "IMPERIENCE" training centre. Those who are interested may contact over telephone or log onto our website www.sriramchandra**.in** for registrations.

## IMPERENCE

**Centre for research and Training in**
**Pranahuti Aided Meditation**

5$^{th}$ Floor, Laxmi Paza, Entrenchment Road,
East Marredpally, Secunderabad – 500 026
Ph: 040 - 27731223

**It is owing to my profound attachment with humanity that I lay down the feelings of my heart to be bubbled up into the hearts of my fellow-beings, the very part and parcel of my own being, in order to make every heart over-flooded with peace and bliss. My heart remains connected with you all, here and elsewhere, giving impulse in unbroken silence to affect the hearts naturally in due course. But it is for every living soul to wake up to his spiritual needs for the realisation of the Ultimate.**

- **Pujya Sri Ramchandraji Maharaj**